# వైద్య నారాయణం

NARAYANA MEDICAL INSTITUTIONS





ఆరోగ్య సమాచార స్రవంతి | చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర | సంపుటి : 04 | సంచిక : 03 | అక్టోబర్ - 2016 | అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి | వెల: అమూల్యం


# నెల్లూరు నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నారాయణ స్పెషాలిటీ క్లీనిక్స్ ప్రారంభం

❖ వైద్యరంగంలో నారాయణ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం జిల్లాకలెక్టర్ రేవు ముత్యాలరాజు



నెల్లూరు నగరంలోని నారాయణ స్పెషాలిటీ క్లీనిక్స్ ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు

వైద్యరంగంలో నారాయణ వైద్య కళాశాల, హాస్పిటల్స్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు ప్రశంసించారు. పొగతోటలో కొత్తగా ఏర్పాటు చేసిన నారాయణ స్పెషాలిటీ క్లీనిక్స్ అండ్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. జిల్లాలో నారాయణ మెడికల్ కళాశాల, హాస్పిటల్స్‌ను స్థాపించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించడాన్ని ఆయన అభినందించారు. ఎన్టీఆర్ ఆరోగ్యసేవపథకంలో అరుదైన శస్త్రచికిత్సలను నిర్వహించడంలో తెలుగు రాష్ట్రాల్లో నారాయణ ఆస్పత్రి నెంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. నగరానికి చేరువలో జాతీయ రహదారి ఉన్నందున అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే బాధితులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించకపోతే ప్రాణాపాయం తప్పదన్నారు. ఆ పరిస్థితుల్లో నారాయణ ఆస్పత్రి అత్యవసర వైద్యం అందిస్తోందన్నారు. నారాయణ ఆస్పత్రివారు ఆరోగ్యమున్న పథకం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందించడాన్ని ప్రశంసించారు. నారాయణ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సింధూర మాట్లాడుతూ 1000 పడకలతో నారాయణ ఆస్పత్రిలో రోగులకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద విస్తృత [illegible] ఆస్పత్రి ఇదేనన్నారు. ఎంతోమంది విద్యార్థులకు బోధన [illegible] 3400 మంది ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. నెల్లూరు నగర ప్రజలకు అత్యుత్తమ వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకంగా నగరంలోనే శాఖను ప్రారంభించామన్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, న్యూరోసర్జరీ, పల్మనాలజీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, డెర్మటాలజీ, డెంటల్ తదితర విభాగాలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ 250మెడికల్ సీట్లు సాధించిన ఘనత నారాయణ వైద్య కళాశాలదేనన్నారు. 400 ఇంటెన్సివ్ కేర్ పడకలతో రోగులకు అత్యవసర వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక యంత్ర పరికరాలతో విశాలమైన సొంతభవనంలో ప్రారంభించామని తెలిపారు. నారాయణ స్పెషాలిటీ క్లీనిక్స్‌ను జిల్లా వాసుల కోరిక మేరకు ప్రతిరోజూ ఉదయం 8గం॥ల నుంచి రాత్రి 9 గం॥ల వరకు నారాయణ స్పెషాలిటీ క్లీనిక్స్ అందుబాటులో ఉంటుందని. ఇందులో సూపర్ స్పెషాలిటీ ఇతరస్పెషాలిటీ విభాగాలతోపాటు అత్యంత ఆధునాతన


(మిగతా 2వ పేజీలో)






2లో నారాయణ స్పెషాలిటీ క్లీనిక్స్ ప్రారంభోత్సవ దృశ్యమాలిక

3లో శ్రద్ధ వహిస్తే క్షయ వ్యాధి దూరం

4లో విరిగిన మూతికి శస్త్ర చికిత్స

5లో నారాయణ సూపర్ స్పెషాలిటి చిన్నపిల్లల విభాగం

6లో స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్

# నారాయణ స్పెషాలిటీ క్లీనిక్స్ ప్రారంభోత్సవ దృశ్యమాలిక





(మొదటి పేజీ తరువాయి)

ఇన్ల్యూమెంట్ లేబొరేటరీ సౌకర్యం కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఈ క్లినిక్స్ లో మాస్టర్ హెల్త్ చెకప్ వంటి అన్ని రకాల హెల్త్ చెకప్ లు, అన్ని రకాల అత్యవసర సేవలు, పూర్తిస్థాయి అంబులెన్స్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లోని డాక్టర్లు కూడా సాయంత్రం 6గం॥ల నుంచి ఈ క్లినిక్ లో అందుబాటులో ఉంటారు. ఈ పూర్తిస్థాయి రెఫరల్ సెంటర్ తో పాటు డయాగ్నస్టిక్స్ కూడా మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా ఏర్పాటు చేశామన్నారు. నారాయణ మెడికల్ డైరక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ సతీష్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ [illegible]రావు, వేమిరెడ్డి [illegible]రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరనాగిరెడ్డి, డాక్టర్ విజయమోహన్ రెడ్డి, [illegible] సీఈవో, క్లినిక్ యూనిట్ హెడ్ మహేంద్రరెడ్డి, మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.























# శ్రద్ధ వహిస్తే క్షయ వ్యాధి దూరం

"క్షయ" అంటే క్షీణించి పోవడం. పురాణాల్లో సైతం ప్రస్తావించిన ఈ జబ్బుకి కారణం మైకోబ్యాక్టీరియం ట్యుబర్‌క్యులోసిస్ అనే క్రిమి. కొన్ని వేల సంవత్సరాల నుంచి మానవాళిని వణికిస్తున్న జబ్బులలో ఇది ఒకటి. కారణం ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి చాలా సులువుగా గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధి కావడమే. అభివృద్ధి చెందుతున్న మన భారత దేశంలో వైద్యశాస్త్రం ఎంతో పురోగతిని సాధించినప్పటికీ ఇప్పటికీ ప్రతి మూడు నిమిషాలకు ఇద్దరు చొప్పున, ఏడాదికి దాదాపు 3 లక్షల మంది మరణిస్తున్నారన్నది నమ్మలేని నిజం. ఇక ప్రపంచ వ్యాప్తంగా తీసుకుంటే ఈ మరణాల సంఖ్య దాదాపు 15 లక్షల వరకు ఉంటుంది. దీన్ని బట్టి ఈ వ్యాధి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

"క్షయవ్యాధి"కి వయస్సు ,లింగ బేధము లేదు. ఈ జబ్బు శరీరంలోని దాదాపు అన్ని అవయవాలకు సోకగలదు. టీ.బి/క్షయ గనుక ఊపిరితిత్తులకే పరిమితమైతే దానిని ఊపిరితిత్తుల క్షయ (Pulmonary Tuberculosis) అంటారు. ఊపిరితిత్తులకు కాకుండా మరే ఇతర శరీర భాగాలకు సోకిన దానిని ఎక్స్‌ట్రా పల్మనరీ ట్యూబర్‌క్యులోసిస్ (Extra Pulmonary Tuberculosis) అంటారు. పై రెండింటిలో ఊపిరితిత్తుల క్షయ ప్రమాదకర మైనది. ఎందుకంటే ఈ ఊపిరితిత్తుల క్షయతో బాధపడే వ్యక్తి ఒక్కసారి దగ్గినపుడు లేదా తుమ్మినపుడు లేదా మాట్లాడినపుడు టీ.బి క్రిములు ఎంగిలి తుంపరల రూపంలో (డ్రాప్‌లెట్స్) సుమారు 40 వేల వరకు బయటి వాతావరణానికి వెదజల్లబడి, ఈ తుంపరలను పీల్చిన వ్యక్తికి టీ.బి వ్యాధిని సంక్రమింపజేస్తాయి. సాధారణంగా టీ.బి క్రిములు శరీరంలోనికి ప్రవేశించగానే మన దేహంలోని వ్యాధి నిరోధక వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్) వాటిని నిర్మూలించడం లేదా అణచివేయడం (లేటెంట్ టీ.బి) గానీ చేస్తుంది. కానీ జీవనశైలిలో మార్పులు తద్వారా ఒత్తిడితో కూడిన జీవన విధానం, పోషకాహారలోపం, పొగాకు , మద్యం సేవించడం, షుగర్ వ్యాధి, గర్భధారణ వంటి కారణాల వలన వ్యాధి నిరోధక వ్యవస్థ బలహీనపడి క్షయ/టీ.బి జబ్బు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

వ్యాధి లక్షణాలను గమనిస్తే దీర్ఘకాలిక దగ్గు, కళ్లె, కొన్నిసార్లు కళ్లె తోపాటు రక్తం పడటం, సాయంత్రంపూట చలితో కూడిన జ్వరం, ఆయాసం, నీరసం, ఆకలి మందగించడం తద్వారా బరువుతగ్గడం వంటివి. వ్యాధి నిర్ధారణ కోసం ఛాతికి ఎక్స్‌రే, గళ్ల పరీక్షలు పూర్తి ఉచితంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో , కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయి. చికిత్స విషయానికి వస్తే ఈ టీ.బి జబ్బును మందులతో పూర్తిగా నయం చేసే విధంగా ఆధునిక వైద్య శాస్త్రం నిర్మించిన అస్త్రమే "డాట్స్" (DOTS) విధానం. ఇది కూడా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి ఉచితంగా లభించే సులువైన సురక్షితమైన చికిత్స. చికిత్సా కాలం అవసరతను/వ్యాధి తీవ్రత ను బట్టి 6 నుంచి 8 నెలలు ఉంటుంది.

ఇక నివారణను పరిగణలోనికి తీసుకుంటే "బాధ్యత" ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇప్పటికే ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి వివిధ స్థాయిల్లో విస్తృత ప్రచారంతో ఉచిత మందులను పంపిణీ చేస్తున్నప్పటికీ నిర్లక్ష్యంతోనో, నిరాసక్తతతోనో లేదా బిడియంతోనో (స్టిగ్మా) ఈ సదుపాయాన్ని పూర్తిగా సద్వినియోగ పరచుకోవడం లేదు. దీని పర్యవసానంగా మందులకు లొంగని అత్యంత ప్రమాదకరమైన మొండి క్షయ (ఎండిఆర్ టీ.బి) క్రమేపీ మహమ్మారిలా వ్యాపిస్తోంది. కాగా తన ఆరోగ్యం గూర్చి మాత్రమే కాక చుట్టూ సమాజానికి ఇంతటి ప్రాణాంతక వ్యాధి సోకరాదనే ఆలోచనలతో కూడిన బాధ్యత (Social Responsibility) రోగి, అతని తాలుకు సంబంధీకులు కలిగి ఉండటం కూడా వ్యాధి నివారణకు చాలా దోహదపడుతుంది.






డా॥ పి. జ్యోతి
పల్మనాలజిస్ట్
నారాయణ హాస్పిటల్

దీనిలో భాగంగా రోగి బంధువులు అతన్ని వెలివేయక టీ.బి జబ్బు తమ కుటుంబ ప్రతిష్టకు భంగం కలిగించేది కాదని (Social Stigma) అదీ ఒక జబ్బేనని రోగికి మందులతో పాటు మనో నిబ్బరాన్ని కల్గించాలి. దీనితోపాటు టీ.బి వ్యాధిగ్రస్తునికి మంచి పోషకాహారం సరియైన నిద్ర మంచి గాలీ, వెలుతురు సోకే ప్రాంతాల్లో నివాసం సమకూర్చగలగాలి. అంతేకాక చిన్న విషయాలుగా అనిపించే దగ్గినపుడు లేదా తుమ్మినపుడు చేతి రుమాలు/కొంగు నోటికి అడ్డు పెట్టుకోవడం, జనసాంద్రత ఉన్న చోట 'ఉమ్మి'ని బహిర్గతం చేయకపోవడం (Cough Hygine) వంటివి కూడా వ్యాధి వ్యాప్తిని చాలా వరకు అరికట్టగలవు.

ఇక గర్భిణీ స్త్రీల విషయానికి వస్తే ప్రసూతిని ఆసుపత్రులలోనే జరిగేటట్టు చూసి పుట్టిన బిడ్డకు వైద్యుల పర్యవేక్షణలో బి.సి.జి టీకా మందు (BCG Vaccination) ను వేయించడం ద్వారా టీ.బి బారినుంచి కాపాడవచ్చు. కాబట్టి నిస్సందేహంగా వైద్యుల సలహా మేరకు వారి పర్యవేక్షణలో సకాలంలో సరైన మోతాదులో టీ.బి మందులను తీసుకుంటూ, ఆ మందుల వలన కలిగే చిన్నచిన్న ఇబ్బందులను (Drug side effects) అధిగమిస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంద డానికి ముందడుగు వేయాలి.




" టీ.బి రహిత సమాజాన్ని ఆశిద్దాం - ఆశయ సాధనకై కృషిచేద్దాం'

# విరిగిన తుంటికి శస్త్ర చికిత్స



ఆపరేషన్ ముందు ఎక్స్‌రే రిపోర్టు



ఆపరేషన్ తర్వాత ఎక్స్‌రే రిపోర్టు



డా॥ బిజు రవీంద్రన్
జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
నారాయణ హాస్పిటల్



డా॥ గణేష్ కుమార్ రెడ్డి, ఎం
జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
నారాయణ హాస్పిటల్



ఆపరేషన్ అయిన మూడో రోజుకే నడుస్తున్న మునుస్వామి

చిత్తూరు జిల్లా పొదిలి గ్రామానికి చెందిన ఆర్.మునుస్వామి(60) అనే వ్యక్తి వృత్తిరీత్యా రైతు. కొన్ని నెలల క్రితం పొలంలో పనులు ముగించుకుని వచ్చేటపుడు జారి పడడంతో తుంటి ఎముక విరిగింది. నొప్పి భరించలేక వివిధ రకాల కట్లు కట్టించుకున్నాడు. అయినా నొప్పి తగ్గక పోగా ఎక్కువ రోజులు నిర్లక్ష్యం చేయడం వలన కాలి కండరాలు బిగించుకుని కాలు పరిమాణం తగ్గింది.

స్నేహితుల బంధువుల సలహాతో నారాయణ ఆసుపత్రి వారు నిర్వహిస్తున్న ఉచిత బస్సు ద్వారా వచ్చి నారాయణ హాస్పిటల్ లోని ఆర్థోపెడిక్స్ విభాగంలోని డా॥ ఎమ్. గణేష్‌కుమార్ రెడ్డి ని సంప్రదించారు. డాక్టరు అతనికి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి నారాయణ ఆరోగ్య మిత్ర పథకం ద్వారా పొడవు తగ్గిన కాలిని సాధారణ స్థితికి తీసుకొచ్చి తరువాత డా॥ ఎన్.టి.ఆర్ ఆరోగ్య సేవ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్ జరిగిన మూడు రోజులకే మునుస్వామి తనంతట తానుగా నడవగల్గు తున్నాడు.

ఆర్.మునుస్వామి మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా నొప్పితో నరకం అనుభవిస్తున్న తనకు ఉచితంగా ఆపరేషన్ నిర్వహించారని, నొప్పి నుంచి పూర్తిగా నయం చేశారని, ఆపరేషన్ జరిగిన 3రోజులకే లేచి నడవగల్గు తున్నాని, నారాయణ ఆసుపత్రి వారికి తన కుటుంబం ఋణపడి ఉంటుందని తెలిపాడు.

ఆసుపత్రి ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలు అత్యంత నైపుణ్యం కలిగిన వైద్య బృందం నారాయణ హాస్పిటల్‌లో ఉన్నందున ఎటువంటి క్లిష్టమైన జబ్బులనైనా నయం చేయగల్గుతున్నామని తెలిపారు.

## పొగాకు అలవాటు ఎందుకు మానాలి ?

సాధారణంగా వివిధ రకాల పొగాకు వాడకంలో 7000 రకాల సూక్ష్మ హానికర రసాయన పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. అందులో 2000 రకాలు క్యాన్సర్‌కు సంబంధించినవే. ఈ పొగాకు వాడకం వలన నోటిక్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, లివర్ క్యాన్సర్ సాధారణంగా సంభవిస్తున్నాయి.పొగాకు వాడకం వలన అనేకమైన దుష్పరిణామాలు కలుగుతున్నాయి హైబీపి, పక్షవాతం, గుండెపోటు, ఆస్తమా, ఆకలి తగ్గిపోవడం, అన్నం జీర్ణం కాకపోవడం, రక్తనాళాలు కుంచించుకుపోవడం, శారీరక బలం తగ్గిపోవడం, నిద్రలేమి, నోటిలోని పళ్లపైన రంగు మారడం, నోటి నుంచి దుర్వాసన రావడం, నాలుక రుచిని కోల్పోవడం, వాతావరణం కలుషితం కావడం, ధాతు బలం తగ్గడం, ఈ అలవాటుకు బానిస కావడం, చివరకు త్వరగా మరణిస్తారు. ముఖ్యంగా పొగతాగేవారు వారికే కాకుండా వారి చుట్టూ ఉన్న వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ దుష్పరిణామాలకు గురిచేస్తారు "పొగాకు వాడకం పెద్ద ఖరీదైన విషయం కాదు. కానీ దాని వలన వచ్చే జబ్బులను నయం చేసుకోవడం పెద్ద ఖరీదైన విషయం".పొగాకు అలవాటు మానాలంటే మానసికంగా దృఢమైన నిశ్చయత కావాలి, అందుకు అవసరమైనటువంటి వైద్యం, వ్యాయామం, ధ్యానచింతన, ఇతరత్రా సాంస్కృతిక ధ్యాన విషయాలు సంగీతం, చిత్రకళలు, నాట్యం, ఆధ్యాత్మిక చింతన, ఇవన్నీ కూడా తోడ్పడతాయి. కాబట్టి పొగాకు వాడకం అలవాటును మానడం తప్పనిసరి.


NARAYANA Medical & Dental Colleges
Accredited by NAAC with Highest Grade 'A'
నారాయణ హాస్పిటల్స్




Recognised as a referral hospital for AP State Govt. Employees & pensioners, Aarogyasri, BSNL, AP Transco & APSPDCL, Powergrid, Arogya Sahayatha, Arogya Badrata, E.S.I, APSRTC, APEPDCL, SHAR, DBCS and recognised by various T.P.A. & Insurance Companies

సీనియర్ సిటిజన్ హెల్త్ చెకప్ ప్లాన్‌లో చేయు పరీక్షలు
- హీమోగ్లోబిన్ శాతము
- టి.సి.
- డి.సి.
- ఇ.ఎస్.ఆర్
- ఫాస్టింగ్ ప్లాస్మా గ్లూకోజ్
- సెకండ్ అవర్ పోస్ట్
- ప్రాండియల్ ప్లాస్మా గ్లూకోజ్
- ఎస్.జి.ఒ.టి & ఎస్.జి.పి.టి
- సెరమ్ క్రియాటినైన్
- బ్లడ్ గ్రూప్ & ట్రైగ్లిసరైడ్స్
- కొలెస్టాల్ & హెచ్.డి.ఎల్
- ఎల్.డి.ఎల్ & వి.ఎల్.డి.ఎల్
- కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్
- బైలిరుబిన్ & బ్లడ్ యూరియా
- ఇ.సి.జి & చెస్ట్ ఎక్స్‌రే
- ఫిజిషియన్ కన్సల్టేషన్
- ఆఫ్తాల్మాలజిస్ట్ & కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్

సీనియర్ సిటిజన్ హెల్త్ చెకప్ రూ. ~~2500/-~~ రూ. 1000/-

ప్రి ఎంప్లాయి చెకప్ ప్లాన్‌లో చేయు పరీక్షలు
- హీమోగ్లోబిన్ శాతము
- టి.సి. & డి.వి.సి
- ఇ.ఎస్.ఆర్ & ఆర్.బి.ఎస్
- బ్లడ్ యూరియా
- సెరమ్ క్రియాటినైన్
- కొలెస్టాల్ & హెచ్.ఐ.వి
- హెచ్.బి.ఎస్. & ఎ.జి
- బ్లడ్ గ్రూప్
- కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్
- స్టూల్ రొటీన్
- ఇ.సి.జి
- చెస్ట్ ఎక్స్‌రే & ఫిజిషియన్ కన్సల్టేషన్
- ఆఫ్తాల్మాలజి కన్సల్టేషన్
- జనరల్ సర్జరీ కన్సల్టేషన్ (మేల్)
- గైనకాలజీ కన్సల్టేషన్ (ఫిమేల్)

ప్రి ఎంప్లాయి చెకప్ రూ. ~~2000/-~~ రూ. 800/-

అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి
7331170061, 1800 274 2299
నారాయణ ఎమర్జెన్సీ కేర్ 24/7

# నారాయణ సూపర్ స్పెషాలిటి చిన్నపిల్లల విభాగం





నారాయణ హాస్పిటల్ ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ విభాగాన్ని ప్రారంభించింది. చిన్నపిల్లలలో జ్వరము, జలుబు, దగ్గు వంటి వ్యాధులు రావడం సర్వసాధారణం. వీటిని సీజనల్ వ్యాధులు అంటారు. కానీ చిన్నపిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటే వారిలో సరైన ఎదుగుదల, మానసిక పరిపక్వత, జ్ఞాపకశక్తి తెలివితేటలు ముఖ్యంగా ఆటపాటలలో ముందుంటారు. మేధావులుగా ఎదుగుతారు.

### చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ అంటే...

*1. చిన్నపిల్లల గుండె వ్యాధులు :-* చిన్న పిల్లలలో పుట్టుకతో వచ్చే గుండె వ్యాధులు, మేనరికపు వివాహాలు, గర్భవతులుగా ఉన్నప్పుడు తరచుగా నొప్పి మాత్రలు వాడటం తదితర కారణాల వలన చిన్నపిల్లలలో పుట్టుకతో గుండె వ్యాధులు వస్తాయి. ఈ వ్యాధులు గుర్తించి, చిన్నపిల్లల గుండె వ్యాధుల డాక్టర్లను సంప్రదించి గుండె వ్యాధులను నయం చేసుకోవచ్చు.

2. చిన్నపిల్లల మెదడు నరాల వ్యాధులు :- వంశపారంపర్యం వలన కానీ, మేనరికపు వివాహాల వలన కానీ, కాన్పు సమయంలో బిడ్డ వలన కానీ, తల్లి గర్భం కలిగి ఉన్నప్పుడు డాక్టరు పర్యవేక్షణ లేకుండా నాటు వైద్యం తీసుకోవడం వలన కానీ, పుట్టే పిల్లలలో ఫిట్స్ రావడం, మానసిక ఎదుగుదల లేక పోవడం, వెన్నుపూస సమస్యలు వస్తాయి. ఈ సమస్యలను కూడా చిన్నపిల్లల నరముల వ్యాధుల డాక్టర్‌ను సంప్రదించి వైద్య చికిత్సలు పొందవచ్చు.

3. చిన్నపిల్లల మూత్ర సంబంధిత వ్యాధులు :- వంశపారంపర్యం వలన, తల్లి గర్భిణిగా ఉన్నప్పుడు హార్మోన్ సంబంధిత మాత్రలు వాడడం, మేనరికపు వివాహాలు తదితర కారణాల వలన చిన్నపిల్లలలో మూత్రనాళాలు, మూత్రకోశ వ్యాధులు వస్తుంటాయి. ఈ సమస్యలకు చిన్నపిల్లల మూత్రకోశ వ్యాధుల డాక్టర్ని సంప్రదించి వైద్య చికిత్సలు పొందవచ్చు.

4. చిన్నపిల్లల శస్త్ర చికిత్స విభాగము :- చిన్నపిల్లల ఆపరేషన్లకు ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ. చిన్నపిల్లల శస్త్రచికిత్స నిపుణులచే నైపుణ్యవంతమైన ఆపరేషన్ల సౌకర్యం.

5. చిన్నపిల్లల కిడ్నీ వ్యాధుల విభాగము :- చిన్నపిల్లలలో వంశపారంపర్యంగా కానీ, రేడియేషన్ (రేడియేషన్ అనగా తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు ఎక్కువగా సెల్‌ఫోన్ మాట్లాడడం, తరచే ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు చేయించుకోవడం వలన రేడియేషన్ వస్తుంది) తల్లి బీపీ మాత్రలు వాడటం వలన కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యలను చిన్నపిల్లల కిడ్నీ వ్యాధుల నిపుణుల పర్యవేక్షణలో చికిత్సలు పొందవచ్చు. కావున తెలివైన తల్లిదండ్రులందరూ తమ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ విభాగంలో సంప్రదించవచ్చు. ఈ సూపర్ స్పెషాలిటీ విభాగము ప్రారంభం సందర్భముగా మీ గ్రామములోను మా హాస్పిటల్ ఉచిత వాహన సౌకర్యంఉంది. ఈ ఉచిత వాహనంలో మీ బిడ్డతోపాటు తల్లిదండ్రులు వచ్చి ఈ అమూల్యమైన సూపర్ స్పెషాలిటీ సేవలు ఉచితంగా పొందండి.

- అత్యాధునిక వసతులతోకూడిన వ్యాధినిరోధక కలిగిన NICU & PICU.
- 24 గంటలు పురిటిపిల్లల మరియు చిన్నపిల్లల వైద్యనిపుణుల పర్యవేక్షణ.
- అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక ఇంక్యుబేటర్, వెంటిలేటర్, ఫోటోథెరపి, CPAP పరికరాల సదుపాయం.
- ఆర్గ్యశ్రీ, ఇ.హెచ్.ఎస్ మరియు ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవా పథకం సదుపాయాలు అందుబాటులో వున్నాయి.
- నెలలు నిండని, బరువుతక్కువతో పుట్టిన పురిటి పిల్లలకు ప్రత్యేక చికిత్స.
- పురిటిపిల్లల మరియు చిన్నపిల్లల గుండె,మెదడు,లివర్, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ప్రత్యేకమైన చికిత్స.
- అత్యాధునిక పరికరాలతో కూడిన 24 గంటలు ల్యాబ్ సౌకర్యం.

### నారాయణ సూపర్ స్పెషాలిటీ విభాగంలో ప్రత్యేకతలు :

❖24×7 చిన్నపిల్లల ప్రత్యేక అత్యవసర చికిత్సావిభాగము. ❖నిష్ణాతులైన సూపర్ స్పెషాలిటీ నిపుణుల పర్యవేక్షణలో ఎన్ఐసియు, పిఐసియు. ❖ప్రత్యేక శిక్షణ పొందిన నర్సింగ్ , పారామెడికల్ సిబ్బంది. ❖చిన్నపిల్లలకు జనరల్ వార్డు లో బెడ్ చార్జీలు, కొన్ని వైద్య పరీక్షలు, కొన్ని మందులు ఉచితంగా ఇస్తారు. ❖24 గంటలు వార్డు నందు ఉచిత వేడి నీటి సౌకర్యం. ❖ పోషక విలువలు కలిగిన ఆహారము పిల్లలకు ఉచితం . తల్లికి కూడా ఉచిత ఆహారం. ❖ చిన్నపిల్లల వార్డు లో పిల్లల పెంపకం, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక కౌన్సిలింగ్ సిబ్బందిచే అవగాహన కల్పిస్తారు. నెల్లూరు నగరవాసులు, చుట్టు పక్కల జిల్లాల వాసులు దీనిని వినియోగించుకోవచ్చు. ఈ సౌకర్యాల గురించి అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

## నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

పడకలు : 1.280 | ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 | ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

### స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

### సంప్రదించవలసిన అధికారులు

డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్),
డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్),
డాక్టర్ విజయమోహన్‌రెడ్డి చెన్నారెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
డాక్టర్ శ్రీరామ్ సతీష్ (ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్),
డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్),
సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం),

### సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి



# స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్ !

అన్నిరకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!

ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...

# నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

- అన్ని స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటి విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ
- ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
- అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్
- 24 గంటలు ఫార్మసీ సేవలు
- ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజెస్

## Day Clinics (9 am to 6 pm)





నారాయణ డయాగ్నోస్టిక్ సెంటర్



24/7 ఎమర్జెన్సీ కేర్

డా॥ శ్రీనివాస్, ఎమర్జెన్సీ ఫిజిషియన్

## Evening Clinics (6 pm to 9 pm)



నారాయణ ఎమర్జెన్సీ కేర్ 24/7

7288889696

# నారాయణ

స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

16-2-227, గాంధీనగర్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు.

ఫోన్ : 0861-2358999, 2358912, 7288889689